ఆ యు ర్వే దౌ ష ధ ము లు
"వసంత కుసుమాకర రస"
అలర్జీనత, అనిమూత్ర వ్యాధులకు నిర్దిష్ట దివ్యౌషధము.
(అజీర్ణము, మలబద్ధము, కస్తూరి మొదలైనవి వేరు.)
వారకమునకు రు 5/- లు. కుటుంబమునకు రు 20/- లు.
కస్తూరి కల్పరసాయనము
(కస్తూరిమొదలైన కాంతిందు యంత్రము)
గుండె, అంగదిన్యవ్యాధి, అపాయకరమైన బలహీనతలను పోగొట్టును.
Kaviraj N. N. SEN & CO. LTD.,
18/1, Lower Chitpur Road, Calcutta.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

300098

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, SUNDAY. 18-3-1945 No, 288

GOLD SHINING! TEL. BEST QUALITY!! ESTD. CHEAPRATES!!!
INDIAN STAR LO DIAMONDS REGD.
SIZE
½, ¾, ⅞, 1, 100 Rs. 25
2½, 3, 4, 5 " " 17
6, 7, 8, 9 & 10 " " 15
11 To 20 " " 14
APPLY TO S. U. SUBRAMANIA CHETTY NEWS PAPER TRICHINOPOLY
ORDER WILL BE SENT ACCORDING TO MARKET FLUCTUATIONS

ప్రతిష్టంభనా పరిష్కారానికి నాందీప్రస్తావన

సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గం స్థాపన

ఢిల్లీ రాజకీయ వర్గాల అభిప్రాయం

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల విడుదలకు ఏర్పాట్లు

[మాప్రత్యేక విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 16 :

సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెస్‌వారు మంత్రి పదవులు స్వీకరించినందుకు ఇక్కడ అందరూ హర్షిస్తున్నారు. పదవీ స్వీకారానికి అక్కడి కాంగ్రెస్‌పక్షం నిర్ణయించిందంటే, అఖిల భారత కాంగ్రెసు మహాసభ ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానంలో మార్పువచ్చినట్లు స్పష్టపడుతున్నది. దేశమంతటా ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి సరిహద్దు రాష్ట్రకాంగ్రెస్ నిర్ణయం నాందీ ప్రస్తావనే నని చాలామంది సమన్వయం చెబుతున్నారు.

ఇదేవిధంగా మిగతా రాష్ట్రాలలో కూడా రాజ్యాంగ బద్ధమైన పరిపాలన ఏర్పడినట్లయితే, ప్రభుత్వం అడ్డుపడదనికూడా ద్యోతకమవుతున్నది. ఇండియామంత్రి అమెరియే ఈ విషయాన్ని స్పష్టపరిచారు.

సరిహద్దురాష్ట్ర పరిస్థితికీ, మిగతా రాష్ట్రాల పరిస్థితికీ సామ్యంలేదని కొంతమంది విమర్శకులు ఖండితంగా అభిప్రాయపడుతున్నారు. సరిహద్దు రాష్ట్రంలో ప్రభుత్వం కాంగ్రెసును అశాస్త్రీయ సంస్థగా ప్రకటించలేదుకదా అని మీరు సూచిస్తున్నారు. ఐతే, ఈ సూచనకు సమాధానంకూడా లేకపోలేదు. శాసనసభలలో సాభ్యంగావున్న కాంగ్రెసుపక్షాలు అశాస్త్రీయసంస్థలు కావన్నదే ఈ సమాధానం ఇటువంటి పరిస్థితులలో కాంగ్రెస్‌మంత్రివర్గాలు పరిపాలన సాగించిన రాష్ట్రాలలో చాలా వాటిలో ఆయారాష్ట్రాల ప్రధానమంత్రులు కారాగార విముక్తులై స్వతంత్రంగా వున్నారు. కాబట్టి, వారు మంత్రివర్గ నిర్మాణంవిషయమై ఆయారాష్ట్రాల గవర్నర్లను కలుసుకొని సమాలోచనలు జరపవచ్చు. బొంబాయిరాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పాటువిషయమై ఇప్పటికే కొంతవిసన్నాహం జరిగినట్లు తొన్నివార్తలు తెలియజేస్తున్నవి. అహమ్మద్‌నగర్ దుర్గంలో నిర్బంధితులైవున్న కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులను వారి వారి రాష్ట్రాలకు బదిలీచేసినట్లయితే, రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడినప్పుడు, వారిదిక్కుదలకు ఎక్కువగా వీలు కలుగుతుంది. ఏదిఎల్లాగైనప్పటికీ వివిధరాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గ నిర్మాణం ఒక ప్రధానమైన మరతుపై ఆధారపడి వుంటుందే మోనని తోస్తున్నది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న యుద్ధకృషికి ఏవిఘాతమైన భంగమూ వాటిల్లకూడదన్నదే ఈమరతు. కాంగ్రెసుమంత్రివర్గాలు యుద్ధనిర్వహణ బాధ్యత తమదిగానే భావించి, బల సమీకరణద్వారా విజయసాధనకు తమ శక్తికొద్దీ దోహదం చేయవలసి వుంటుంది. అంచేత సరిహద్దు రాష్ట్రమంత్రివర్గ కార్యకలాపాలను కొంతకాలంపాటు జాగ్రత్తగా గమనించడం అవసరం.

కేంద్రప్రభుత్వం

రాష్ట్రప్రభుత్వాల పస్థితివేరు; కేంద్ర ప్రభుత్వ పస్థితి వేరు. కేంద్రంలో పరిపాలనాధికారం ప్రజాస్వామ్యపద్ధతుల పరంగావలెనంటే, వివిధ రాజకీయపక్షాలమధ్య అంగీకారం కుదరవలసిన ముఖ్యం. నవాబ్జాదా లియాఖత్ అలీఖాన్ గారితో భూలాభాయిదేశాయిగారు ఒక ఒప్పందానికి రాగలిగారు. ఇదే ఒప్పందంలో కేంద్ర శాసనసభలోని మిగతా వర్గాలు కూడా చేరవలసివుంటుంది. ఇది మరొక మరతు. కేంద్రంలో సర్వపక్ష ప్రభుత్వం ఏర్పడడానికి బ్రిటిష్ ప్రభుత్వంవారు ఇప్పట్లన సుముఖంగా లేము !

పరిపాలనాస్వాతంత్ర్యాన్నే గాక, యుద్ధ నిర్వహణ బాధ్యతనుకూడా వహించడానికి కాంగ్రెసు. ముస్లీంలీగు ప్రముఖులు ఒప్పుకున్నట్లయితే, బ్రిటిషువారు కేంద్ర ప్రభుత్వ నిర్మాణానికి ఇష్టపడవచ్చు.

ఈ విషయంలో అధికారవర్గాల అభిప్రాయం ఏవిధంగా వున్నదీ తెలుసుకోడానికి సింధుశాసనసభలో నిన్న కర్నల్ మాహాన్ చేసిన ప్రసంగమే చాలు. ఇతడు అన్న మాటలు ఇవి. "సింధుంపట్టి స్వయ

(2 వ పేజీ చూడుడు)

మిత్రరాజ్యాలలో జాతి వివక్షత అంతంకావాలి

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి లండన్‌లోని రంగుజాతుల వారి విజ్ఞప్తి

(యునైటెడ్ ప్రెస్)

లండన్, మార్చి 16 : శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి వెళ్ళే భారతీయ ప్రతినిధుల పేర్లు వెల్లడైనప్పటినుంచీ, భారతదేశ వ్యవహారాల యెడల అభిలాష కనపరిచే వారందరూ ఒక్కవిషయాన్నే చర్చిస్తున్నారు. భారతదేశ నిజవాంఛితాన్ని వెలిపుచ్చే దమ్ములు, యోగ్యత ఈ ప్రతినిధులకున్నవా అన్నదే ఆ విషయం

రైల్వేపనివారల ప్రతినిధి విలియం డ్యోలీ ఇట్లా అన్నాడు: 'భారతప్రభుత్వం తన చెప్పుచేతల్లో ఉండేవారినే ఈ సమావేశానికి ప్రతినిధులుగా ఎన్నుకొన్నదని నా అభిప్రాయం. స్వతంత్రాలోచనా, సహజ శక్తి కలవ్యక్తులు ఆవసరమైనపుడు ఇటువంటి సమావేశాలలో మాట్లాడవలసి వస్తుంది. ఇదేవిధంగా మిగతా రాష్ట్రాలలోకూడా ఎంచుకోవడంలో వేవెల్ రాజనీతిధౌరంధర్యం వెల్లడయ్యేది'

చికాగో ట్రిబ్యూన్ పత్రిక ఇట్లా వ్రాసింది. 'శాన్ ఫ్రాన్సిస్కో సమావేశానికి వెడుతున్న భారతీయ ప్రతినిధివర్గం తమపని ఎంత 'కీలుబొమ్మ వ్యవహారం'గా ఉందో 'అధికారరీత్యా' తెలుపుతోంది. ఈ సమావేశంలో అట్లాంటిక్ ప్రణాళిక ఆదర్శాలకు ఎట్టి ప్రాధాన్యం ఉంటుందో ఇందువల్ల బాగా వ్యక్తమౌతోంది.'

రంగు వివక్షత

లండను, మార్చి 16: మిత్రరాజ్యాలలోనే జాతివివక్షత కనిపిస్తోంది అడ అంతరిస్తేచాలు- అని ఇక్కడి రంగుజాతుల సంఘంవారూ, ఇతర సంఘాలవారూ శాన్ ఫ్రాన్సిస్కో సమావేశానికి ఒక విజ్ఞప్తి పంపుతున్నారు.

రంగుజాతులవారికి ఇతరులతో సమానహోదా ఉండాలనీ, వారు విద్యావిషయకంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా అభివృద్ధి పొందడానికి అవకాశాలు ఉండాలనీ కూడా ఆ విజ్ఞప్తిలో ఉంది

భవిష్యత్ ప్రపంచ సౌభాగ్యం భౌతిక సంపదవల్లగానీ, మానవజాతి అంతనూ ఒక్కటిగా ఎంచడంవల్లగానీ సమకూరదు. ప్రతిజాతీ తన పరిస్థితులను తాను అభివృద్ధి చేసుకొని ఇతర జాతులతో

(2 వ పేజీ చూడుడు)

'కమ్యూనిస్ట్ ముప్పు'

ఆంధ్ర కాంగ్రెసు కార్యసరళి

గాంధీజీతో కాళేశ్వర్రావుగారి ఆలోచన

(స్వకీయ విలేఖరి)

వర్ధా, మార్చి 16: శ్రీ అయ్యదేవర కాళేశ్వర్రావుగారు గాంధీజీతో మాట్లాడటం పూర్తయినది. ఇవాళ చివరిప్రసంగం జరిగింది. కాంగ్రెసు చెంతపాలలో ఉండగా కమ్యూనిస్టు ముప్పు ఎలా బలపడింది కాళేశ్వరరావుగారి తొలిసారి గాంధీజీకి తెలియజెప్పారు.

రైతు, కార్మిక, విద్యార్థి రంగాలలో జాతీయోద్యమాన్ని బలిష్ఠంచేసే సంకల్పంతో కాళేశ్వరరావుగారు స్వస్థానం పోతున్నారు. స్వరాజ్యసిద్ధిలోపం మనకు తోడ్పడాలంటే కమ్యూనిస్టులతరీ భామార్పు కొని కార్యసరళికూడా మార్చుకోవలసి ఉంటుంది కమ్యూనిస్టుల సహకారం హర్షించదగిందే కాని విద్యార్థుల ఐకమత్యమేగాని నిర్మాణ కార్యనిర్వాహమేగాని ఏదైనప్పటికి ప్రాబల్యం వారికే ఉండాలన్నా లేక కపటధోరణి నవలంబించినా సహకారం కూడదు. గాంధీజీకి కాళేశ్వరరావుగారు ఇలా సలహాచేశారు - గాంధీజీ అంగీకరించారు - ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిందే అయినా దేశానికంతకూ చెల్లుతుంది.

మనస్సుకు చక్కగా ఆకళింపు చేసుకొని ఆంధ్ర కాంగ్రెసు సమితి, కమ్యూనిస్టు ముప్పును తొలగించడానికి ఇక చొరవచేసి సాగిపోవచ్చును - ఇదే వారివల్ల కావలసినది.

విద్యార్థుల్లో కాంగ్రెసు పక్షులైనవారు విద్యార్థి ఐక్యత అనే ఊతపదాలతో వ్యగ్రత చెందవద్దని హెచ్చరిక, ప్రస్తుతం కమ్యూనిజమును ఊరవేసి స్వరాజ్యసంగతి పట్టించుకోనుని కమ్యూనిస్టు-ధోరణి విద్యార్థులకు సలహా. కాంగ్రెసు పంక్తులో కమ్యూనిస్టులను యథాస్థానంలో ఉంచరలెననే కాంగ్రెసు పద్ధతి స్థిరపడింది. రైతులను సంఘటన పరచనుని కాంగ్రెసువారికి ఆదేశాలు ఇచ్చారు. రెండు కాలుగా ఉంటుంది - రాజకీయ వ్యవహారాలు ఒకరకం. తదితర వ్యవహారాలలో సమాన హక్కులు ఉండటం

2 వ పేజీ చూడుడు

సోవియట్ సేనలు స్టెటిన్ రక్షణలను ఛేదించాయా?

లండను, మార్చి 16 : రష్యనులు తమ కవచదళాలను సన్నాహపరచుచూనే, స్టెటిన్‌కు తూర్పున ఓడర్‌నదిపై గల స్థావరంపై పెద్ద ముట్టడి ప్రారంభించారని జర్మను వార్తాసంస్థ ప్రకటించింది. బర్లినుకు ఈశాన్యాన బాల్టిక్ ప్రాంతంలోని జర్మను రక్షణలను ఈ ప్రదేశం ప్రధానమైనది.

బర్లినుకు ఆగ్నేయాన ఓడ్లెనుకు పడమట గ్లాజర్‌నీస్సీనది తెరువు గట్లపైనా కొత్తగా యుద్ధం ప్రారంభమైందని కూడా ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

మార్షల్ జుకోవ్ సేనలు స్టెటిన్ రక్షణలను ఛేదించుకొని లోపలికి చొరబడ్డాయని జర్మను వార్తాసంస్థ యుద్ధవిలేఖరి వ్రాశాడు.

ఈ వార్తను రష్యనులు ధృవపరచలేదు. తమసేనలు ఓడర్‌నది చూడ్పుగట్టున ఉన్న జర్మను స్థావరాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయనీ, గ్రీఫెన్‌హాగెన్ తమ వశమైందనీ,మాత్రము రష్యనులుప్రకటించారు.

ఓడ్లెన్ సైలీషియాలో ప్రధానమైన పారిశ్రామిక నగరమనీ, మార్షల్ కొనేవ్ బలగాలు ఆక్రమించినట్లు చెప్పారనీ లండనులో అయిలర్ విలేఖరి వ్రాశాడు.

సైలీషియా, పోలాండ్, చెకస్లొవేకియాలు కలిసేచోట లాటిబార్, గ్రాట్ కొలలో రవ్వన్లు కొత్తగా విజృంభణ ప్రారంభించాని జర్మన్లు ప్రకటించారు. జర్మన్ బలగాలు దూకుడుగా వస్తున్న రవ్వన్లు బలగాలతో తలపడి తీవ్రయుద్ధం చేసి వారి గమనాన్ని ఆరికట్టాయనీ, యుద్ధం ఇంకా జరుగుతోందనీ కూడా జర్మన్లు ప్రకటించారు.

కిల్బర్గ్‌పట్టా, డాన్జిగ్ ఆఖాతంపట్టా, తూర్పు ప్రష్యాలలో వోఫ్కూ బ్రాసెన్ బర్గుకూ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరుగుతున్నాయి.

నీస్సీనది వద్ద జర్మన్ రక్షణలు చాలా బలంగా ఉన్నట్లు తెలుస్తోందని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాశాడు.

ఫ్రాంక్‌ఫర్ట్ దిశగా జర్మన్ల దౌడు

కాబ్లెంజ్ పతనం ఈక్షణమో మరుక్షణమో!

పారిస్, మార్చి 16 : సార్‌బ్రూకెన్‌నుంచి రైన్‌నదరూ గల 50 మైళ్ళ రంగంలో పరమోద్యోగంతో పురోగమనం సాగిస్తున్న అమెరికన్ సత్తువగల సైన్యం పాలాటినేట్‌నూ, సార్‌లాండునూ జర్మనీనుంచి విడగొడుతోంది. జర్మన్లు అప్పుడే ఫ్రాంక్‌ఫర్ట్ దిశగా దౌడు తీస్తున్నారనికూడా తెలుస్తోంది.

నూదన సైన్యబలగాలు సిమ్మర్‌న్ దాటిపోయాయనీ, ఉత్తరానికి పోతున్న సప్తను సైన్యాధికారి 72 మైళ్ళల్లో ఉన్నాయనీ తెలుస్తున్నది.

కాబ్లెంజ్ పతనం ఇవ్వాళ కావచ్చని తెలుస్తోంది. నగరాన్ని ఆగ్నేయదిశగా ముట్టడిస్తున్న సేనలను జర్మన్లు అతిగా ప్రతిఘటి చడంలేదు. ఇవ్వాళ మోసెల్లిని మరి రెండుచోట్ల దాటడం జరిగింది.

అమెరికా మొదటి సైన్యబలగాలు యూర్‌నుంచి ఫ్రాంక్‌ఫర్టుకు గల మోటారు రస్తాను కనీసం రెండుచోట్లనైనా తెగకొట్టి ఉంటాయని తెలుస్తోంది. లేమాడెన్ స్థావరంపద్ద జర్మన్లు చేసిన మూడు తిరుగుబాటులనూ చెదరగొట్టడమైంది. ఈ స్థావరం చుట్టూతా ప్రతిఘటన ప్రబలంగా ఉంది

మిత్రదేశాలకు జర్మనుల సంధి సూచనలు

మిత్రభేదం చేయుటకు వ్యర్థప్రయత్నం

లండన్, మార్చి 16 : స్వీడిష్ వార్తాపత్రికలలో లూటీవల ప్రకటించబడిన వార్తల ధోరణిలో మార్చి ప్రారంభమున స్టాక్‌హోములో యుండే బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులకు జర్మన్ ప్రతినిధులు సంధి సూచనలు చేసిన సంగతి వాస్తవమే యని లండనులో అధికారరీత్యా తెలుపబడెను.

జర్మన్ సంధిసూచనల సమాచారమంతా వెంటనే రష్యా, అమెరికా దేశాలకు తెలియజేయబడెను. మిత్రదేశాల మధ్య మిత్రభేదం కలిగించటానికి జర్మనీ పన్నుచున్న పన్నాగపుకు యిదొక ఉదాహరణమని లండను అధికారవర్గాలు అభిప్రాయపడి వాటిని నిర్మొగమాటంగా నిరాకరించాయని తెలుపబడుచున్నది.

హెసే అనుచరులు సంధిసూచనలు చేశారు

స్టాక్‌హోం, మార్చి 16: రిటెన్‌ట్రాప్ విదేశాంగశాఖ ఉద్యోగియు హెసే అనుచరుడు యీ జర్మన్ సంధి సూచనలను స్టాక్‌హోములో బ్రిటిషు రాయబారవర్గానికి తెలియచేశాడట. ఈ కార్యమునకుగానే యితడు బర్లిను నుంచి ప్రత్యేకంగా పంపబడెను.

సంధిసూచనలవార్తసర్వాబద్ధమని జర్మను ప్రకటన

లండను, మార్చి 16: స్వీడిషు పత్రికలలో ప్రకటితమైన జర్మను సంధి సూచనల వార్తలు సర్వాబద్ధమని రిటెన్‌ట్రాప్ ఉద్యోగి యొకడు తెలిపెనని జర్మను ఓవర్సీస్ వార్తా సంఘం తెలిపింది. ఈ బహుమానా అసత్య వార్తలు ప్రచారం చేసి జర్మను ప్రజల హృదయమునో నిశ్చయమును చలింపజేయుటకు శత్రువులు యీ ఎత్తును అవలంబిస్తున్నారని జర్మను ఉద్యోగి చెప్పాడు.

స్టాక్‌హోము బర్లిన్ టెలిఫోను

స్టాక్‌హోము, మార్చి 16: స్టాక్‌హోము బర్లిను మధ్య ఒక టెలిఫోను సూత్రం టెలిఫోను వార్తలు సాగుటకు తిగి ప్రారంభమైనవని వార్త తెలుపుతోంది. అ. అ. ప్రె

బొంబాయిలో కాంగ్రెస్ మంత్రివర్గ ఏర్పాటుకు సన్నాహాలు

గవర్నర్ కోల్విల్లీ కూడా అనుకూలంగానే ఉన్నాడని అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, మార్చి 17: సరిహద్దు రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడినదానికి తగినంగా తీసుకొని స్థానిక కాంగ్రెసువారులు లోపాయికారీ సంప్రతింపులు ప్రారంభించారు. చాలాతక్కువ మెజారిటీఉన్న సరిహద్దు రాష్ట్రంలోనే కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడగాలేంది, చాలా మెజారిటీఉన్న బొంబాయిలో ఎందుకు ఏర్పడరాదని వీరిభావం.

మాజీ ప్రధానమంత్రి బి. జి. ఖేర్ గారు ఇతర మాజీమంత్రులు లాఠీ, కె. ఎం. మున్షీ డాక్టర్ గిల్డర్, పాటిల్, నూరీ గామా, అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ ప్రముఖులైన ఎస్. కె. పాటిల్, నగిన్దాస్ మాస్టర్ గార్లూ, కౌన్సిల్ ప్రెసిడెంటు మురళీదాస్ పక్వానాగారూ, అసెంబ్లీ అధ్యక్షుడు మవలంకారుగారూ అందరూ గడిచిన రెండురోజుల నుంచి సమావేశమయ్యారు, ఉత్తరాలద్వారానో ఈ విషయం గురించి చర్చిస్తున్నారు.

మనం ఇందుకు ఎందుకు పూనుకోలేకూడదు అన్న భావమే అందరికీ ఉన్నది.

కాని, యుద్ధసమయాన్నానికి తోడ్పడే విషయాలలోనూ, బ్రిటిషుప్రభుత్వమూ, వైస్రాయీ, గవర్నరూ యుద్ధం అంటే మనకున్న సర్లక్ష్యాన్ని చూసీ చూడనట్లు ఊరుకోటంలేదా అన్న విషయంలోనూ కొంచెం చిక్కు కనపడుతోంది.

ఈ యుద్ధంలో బ్రిటిషువారే గెలవాలని గాంధీజీ బహిరంగంగా ప్రకటించాడు. కనుకనూ, జపాన్ దురాక్రమణను ఖండించాడు, కనుకనూ ఇందుకు పూనుకోవడంలో తప్పేమీలేదని వీరిలో కొందరు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుత గవర్నర్ సర్ జాన్ కోల్విల్లీ ప్రజాప్రతినిధుల మంత్రివర్గం అంటే అనుకూలంగా ఉన్నాడన్న విషయంకూడా ఈసందర్భంలో ప్రోత్సాహకరంగా ఉంది

కాంగ్రెసువైఖరిలో మార్పు

అసంభవం అని సేవాగ్రామ్‌వర్గాల అభిప్రాయం

['ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేఖరి]

వర్ధాగాంధీ, మార్చి 16: "సరిహద్దురాష్ట్ర రాజకీయ పరిస్థితులనుగురించి, అక్కడ కాంగ్రెసు మంత్రివర్గ నిర్మాణాన్నిగురించీ గాంధిజీ ఏమీ చెప్పదలుచుకోలేదు." అని ఇక్కడ కూడిన పత్రికా ప్రతినిధులు తెలుసుకోగలిగారు.

ఐతే, పత్రికాప్రతినిధులు తపాటి సమాధానంతో సంతృప్తిపడి పూరుకోనక ఇలా ప్రశ్నించారు:

"సరే దాగానేవుంది; నీలుచేసిన అభ్యర్థనం మాపేమిటి ?"

"ఇది అర్థంలేనిప్రశ్న. అసలు ఉత్తరమూ లేదు; నీలుచేసిన." అని సమాధానం.

సరిహద్దు రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడినందుకు ఇక్కడ వర్తాలో ఉత్సాహం నెల్లి విరిసిందని పెషావర్‌నుంచి వస్తున్న వార్తలలో ఎంత అతిశయోక్తి వున్నదో గ్రహించడానికి పై సంభాషణే చాలు,

అధికార పూర్వకంగా అఖిలభారత విధానాలను నిర్ణయించగల హక్కు కాంగ్రెసు వర్కింగ్ కమిటీకిమాత్రమే వున్నది. వర్కింగ్ కమిటీ సభ్యులు కారాగారబద్ధులై వున్నారు. కాబట్టి, యావ

2 వ పేజీ చూడుడు

నాగార్జునకొండ శిల్పాలు

ఆంధ్రదేశంలో మ్యూజియం ఏర్పాటుకు రెండేళ్ళ గడువు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మార్చి 16: నాగార్జునకొండ ప్రాచీన శిల్పాలు కొండపైనే ఉంటే ఇతరులు చూచే వీలుండదు కనుక ఆంధ్రదేశంలో అందరికీ అందుబాటులో ఉండే కేంద్రస్థానంలో మ్యూజియం పెట్టినట్లయితే తుకేమీ అభ్యంతరం లేదని ప్రభుత్వ ఆర్కియాలాజీ అధిపతి డాక్టర్ వీలర్ గారు నిన్న ఆంధ్ర ఇతిహాస సంశోధక మండలి సభలలో తెలిపారు. ఈ మ్యూజియం ఏర్పాటుకు రెండు సంవత్సరాల వ్యవధి ఇచ్చామని కూడా చెప్పారు.

ఆంధ్ర ఇతిహాస సంశోధక మండలి వార్షికోత్సవం శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షతన హిందూకాలేజీలో నిన్న జరిగింది. డాక్టరు వీలరుగారు సభకు వచ్చారు. తేనీటివిందు తర్వాత మండలి కార్యదర్శి డా. మారేమండ రామారావుగారు వార్షిక నివేదిక చదివారు.

ఆరు సంవత్సరాల నుంచీ ఈ మండలి ప్రశస్తమైన పని చేస్తున్నందున ఆంధ్రదేశచరిత్ర వ్రాయగల సావకాశం లభించినదని శ్రీ వేంకటప్పయ్యగారు చెప్పారు. అయినా ఇంకా పరిశోధన చేయవలసి ఉన్నది. గరణికోటలోనూ, పల్నాడులోనూ స్థలపరీక్ష చేసినచో చరిత్రాత్మకంగా విశేషాలు చాలా తెలియగలవన్నారు. రెండేండ్లలో మ్యూజియం పెట్టితే నాగార్జునకొండ శిల్పాలను మరెచటకూ తీసుకపోకుండ వీలర్ గారు చెప్పినందుకు అభినందిస్తూ మనరాష్ట్రం కేంద్రస్థానంలోనే ఉంచవలెనని శ్రీ వేంకటప్పయ్యగారన్నారు.

గుంటూరు జిల్లాబోర్డు తరఫున అమరావతి మ్యూజియం నిర్మించి అందుకనుబంధంగా అర్కియోలాజియం పెట్టవలెనని జిల్లాబోర్డు అధ్యక్షుడు ప్రయత్నిస్తున్నారని శ్రీ దేశరాజు హనుమంతరావుగారు తెలుపుతూ ఈ విషయం ఆంధ్రులు యోచించవలసిన దన్నారు.

తక్షశిలలో విద్యార్థులు చేస్తున్న అర్కియోలాజికల్ పరిశోధనలనుగురించి మాజిక్ లాంతరు సాయాన డా. వీలర్ సవిస్తరంగా చెప్పారు.

సభ అయినతర్వాత మండలి కార్యదర్శి, డాక్టర్ భిగవంతం, వేంకటప్పయ్య పంతులు, మల్లంపల్లి సోమశేఖరశర్మ, డి. యల్. నారాయణ, పి. వి. కృష్ణమ్మ చౌదరి మున్నగు ప్రముఖులు నాగార్జునకొండ విషయమూ, మ్యూజియం నిర్మాణమూ సంగతులు డాక్టరు వీలర్‌తో ముచ్చటించారు. పైగా తెలిపిన విధంగా డాక్టరు వీలర్ వివరించాడు.

మీ ఆరోగ్యమునకు నూతన సహాయకారి
అడమిన్
మంచి శక్తిగల శుద్ధమైన పార్కు లివర్ ఆయిల్
దృష్టిని వృద్ధిపరచును. రికెట్సు వ్యాధిని నివారించును.
40 c. c. సీసా ఖరీదు రు. 3—2—0 అం
తయారు చేసినది:
గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్.
ఏజంట్లు:
మెసర్సు ప్యారీ అండ్ కోలిమిటెడ్., మద్రాసు.

S. S. S.
భారతదేశమంతా వేనోళ్ళతో చాటుచున్నది.
వినండి!
పువ్వుపువ్వున మధువు పొందవలెనా తేనె అనుచో మీరును మీదు అభ్యర్థనలు సర్టిఫికెట్లలో చక్కజేయుడి.
కొంగుబంగారము కొంచెము పెరుగునా? ఇవి పెరిగి మీకిష్టము చొప్పు చొప్పులు
నేపనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు.
బుద్ధిమంతుడుచేయు పొదుపరితనము
12 సంవత్సరములలో
రు 5 లు రు 7-8 లకు పెరుగును.
రు 10 లు రు 15 లకు ,,
రు 50 లు రు 75 లకు ,,
రు 100 లు రు 150 లకు ,,
రు 1,000 లు రు 1,500 లకు ,,
రు 5,000 లు రు 7,500 లకు ,,
దొరకు చోట్లు:—పోస్టాఫీసులు, సేవింగ్సు బేంకులు, అధికారముపొందిన ఏజంట్లు.
A.A. & S N. S. 9.

ప్రకటన

కాకినాడలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ పి. రామమోహనరావు గారిని శ్రీమతి యం. నర్సుబాయమ్మగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది 15-3-1945 నుండి నియమించినాము.

మే నే జ రు

గంటలపంచాంగం

పార్థివ సం॥ అధిక చైత్ర శు॥పంచమి
1945 సం॥ మార్చి 18 ఆదివారం
ఆ॥ పం రా 10.48 భాన ప 9-0 వర్జ్యం రా 8-18 మొ 9-38 వరకు.
శు॥ షష్ఠి మార్చి 19 సోమవారం
సూ॥ షష్ఠి రా 8-38 కృ ఉ 7-24 కో తె 6-23 వర్జ్యం రా 10-45 మొ 12-16 వ.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ అధిక చైత్ర శు॥ పంచమి
ఆదివారము

సైనిక పునర్నిర్మాణం

అన్నింటికీ అత్యంతావశ్యకమై, అన్నింటికంటె అధిక ప్రాధాన్యం గల రాజ్యాంగ వ్యవహారాన్ని మూల పారేసి, ఇతర చిల్లర విషయాలగురించి భారత ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపుతూ, ప్రత్యేక సంఘాలను యేర్పాటుచేసి పునర్నిర్మాణ పథకాలను తయారుచేయించుతూవున్నది. పథక నిర్మాతలూ, ప్రభుత్వ అధికారులూ ఒకే దృక్పథంనుంచి ఈ సమస్యలన్నింటినీ పరిశీలించుతూ వున్నారు. స్వతంత్ర భారత దేశం అవసరాలకూ, అస్వతంత్ర దేశ అక్కరలకూ తేడా ఉండగలదనీ, యుద్ధానంతరం భారత దేశం-1942 బ్రిటిష్ వాగ్దానం అనుసరించే స్వపరిపాలిత దేశం కాగలదనీ, ప్రస్తుత ప్రభుత్వమూ, పథక నిర్మాణ సంఘములూ కూడా విస్మరించి వర్తించుచున్నవి.

ఆర్థిక, సాంఘిక, పారిశ్రామిక, విద్యావిషయిక, వ్యావసాయిక పునర్నిర్మాణం అంతా ఒకఎత్తూ, దేశరక్షణ, సైనికశాఖ పునర్నిర్మాణం ఒకఎత్తు. భారత దేశం పరాధీనతలో ఉన్నందువల్ల తలకుమించిన సైనిక ఖర్చును భరించవలసివచ్చినదనే విషయం నిర్వివాదం. భారతీయులే సర్వస్వతంత్రులై, పాశ్చాత్య దేశాలు సామ్రాజ్య విహీనమై ఉంటే ఈ నాటి ప్రపంచ సంగ్రామం సంభవించే దేకాదు అనే గాంధేయవాదనను నేటి భారత ప్రభుత్వమూ, బ్రిటిషు పాలకవర్గమూ అంగీకరించక పోవచ్చును. కాని భారత దేశము ఇంతటి సైనిక వ్యయాన్ని భరించవలసియుండదని మాత్రం అంగీకరించక తప్పదు. గత సంగ్రామం ముగింపుదశలో రష్యా మిత్ర రాజ్యాలను వదలి జర్మనీతో రాజీపడిన సందర్భంలో ఆ దేశము ఇండియామీదికి దండెత్తి వస్తుందనే భయం పాలకుల ఆవహించి పశ్చిమోత్తర సరిహద్దును దుర్భేద్యం చేయడానికి అర్థ, అంగబలాన్ని ఎంతగానో వినియోగించినారు. తనను సామ్రాజ్యమును సురక్షితముగా నుంచుకొనుటకు అపారమైన సైనిక వ్యయమును భారతీయులచే భరింపచేయుచున్నారు.

ఈ శుక్రవారం భారత శాసన సభ్యులకు సైన్యం విషయాలను గురించి ప్రసంగిస్తూ సైన్యాల పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు సర్ హెన్రీ విల్కాక్స్‌గారు "ఈ దేశంలో మున్ముందు ఏ ప్రభుత్వం ఉన్నా స్వరక్షణకు, ప్రపంచశాంతి రక్షణకు తగిన సైన్యాన్ని సిద్ధంగా ఉంచుకోవలసిందే" అన్న అభిప్రాయంతో ఏకీభవించినా, అదే సమావేశంలో భారత సర్వసేనాని సర్ ఆకిన్‌లెక్‌గారి "ఈకమిటీ సిఫార్సులు అధికారంలోకి రానున్న ఏ ప్రభుత్వానికైనా ఉపయోగకరంగా ఉండగలవు" అనుభావంతో ఏకీభవించుట కష్టం.

భారతసైనిక పునర్నిర్మాణ ఆలోచన ప్రథమంగా రెండు శతాబ్దాలక్రితం వచ్చింది. ప్రపంచ రణరంగంలో బ్రిటను అవసరాలను అనుసరించి భారత సైన్యంలో మార్పులు జరుగుతూ వచ్చాయి. ఇంతవరకూ భారత సైన్యం బ్రిటిషు సామ్రాజ్య సంరక్షకసేనలో ఒక అంగముగానే వుంటూవచ్చినది. కనుకనే భారత నౌకాదళముగాని, భారత వైమానికదళముగాని, భారత దేశ రక్షణ అవసరములకు తగ్గట్టుగా అభివృద్ధి కాలేదు. సింగపూరునందలి బ్రిటిషు నౌకాదళమే సామ్రాజ్యాంతర్గత భారతదేశం రక్షణకు చాలునని బ్రిటిషు పాలకులు, సైనిక నిపుణులు భావించియుండిరి. 1941,42 సంవత్సరముల అనుభవమువలన వీరు తమ సైనిక విధానమును మార్చుకోవలసివచ్చినది. శత్రువ్యూహం, విధానం అనుసరించి కూడా ఈ మార్పులు అవసరం అయినవి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సైనిక పునర్నిర్మాణ కమిటీ పంపిన ప్రశ్నావళిని పరిశీలించితే నౌకాదళనిర్మాణం విషయంలో కమిటీవారు తగినంత శ్రద్ధ తీసుకుంటూ వున్నట్లు కనిపించదు. ఇన్ని దశాబ్దాలుగా వుంటూఉన్న లోపాలను తొలగించి వేయడానికన్నా వీరు ప్రయత్నించుచున్నట్లు కనిపించదు. వెలస్లీ, వారన్ హేస్టింగ్స్‌లనాటి "సంస్థానాలకు ప్రత్యేకసైన్యం" పద్ధతిని వీరున్నూ హర్షించి అభివృద్ధి మార్గాలను అరయుచూచున్నారు.

రాజ్యాంగంగా, సైనికంగా భారతదేశం ఏకఖండం అని, ఇతర దేశాలదు రాక్రమణ ప్రతిఘటన భారతదేశం అంతటికీ అనే భావన వీరికి లేదేమను. రాజకీయాలలో బ్రిటిష్ వారు అనుసరించుతూవున్న 'విభజించి పాలించు' అనే సూత్రాన్నే సైనిక వ్యవహారాలలోనూ అనుసరించి, సైనికసేవకు అర్హులైన తెగ ఒకటి, అనర్హులైన తెగ ఒకటిగా విభాగించి ఇంత కాలముగా సైన్యాన్ని తయారు చేస్తూ వున్నారు. ఏడు సంవత్సరాలైనా ప్రతిఘటన, నాలుగు సంవత్సరాల పోరియట్ రష్యా పోరాటం పైపద్ధతిలోని నిష్ప్రయోజనాన్ని, ప్రమాదాన్నీ వెల్లడిచేసినవి. చదువు రాక, పైసున్నాలేని వారి నుంచి సైనికుల సేకరించి ఒకే మూసలో పోసి, తయారు చేసి ప్రజకూ, "ప్రజారక్షకులకూ" సంబంధం లేకుండా చేస్తూ వున్నందువల్లనూ, కేవలం ఆర్థిక దుస్థితి ఫలితంగా సైన్యంలో చేరిపోయి ఏలాంటి లక్ష్యమూ లేక సైనికులు తయారవుతూ వున్నందువల్లనూ "భారత సైనికులు కేవలం డబ్బుకోసరం సైన్యంలో చేరినవారు" అని ప్రకటించినారు.

భారత దేశంలో 20 లక్షల పైచిలుకు సైనికులు పైకు బున్నారని బ్రిటిషు, ఇండియన్ అధికారులు ఎంత ప్రచారం చేసినా అసలు వాస్తవాన్ని మభ్యపరచలేక పోయినారు.

సైనిక విషయంలో రెండు దశాబ్దాలుగా భారతీయులు కోరుచూఉన్న సంస్కరణే ఇంతవరకూ జరుగలేదు.

పండిట్ కుంజ్రూగారు అన్నట్లు సైన్యంలో ఉన్నత పదవులకు భారతీయులను నియమించమని అంటే అది పాలకులకు ప్రాణాంతకంగా ఉంటుంది. "1914 యుద్ధంలో భారత దేశం సహాయం కావలసి వచ్చినందున ఈ విషయంలో కొంత నిబంధనల సడలింపు జరిగింది. కాని తిరిగి బ్రిటిష్ ఆధిపత్యం సుస్థిరంగా ఏర్పడేసరికి విధానం మళ్లా మారిపోయింది. కవాటాలను బంధించి వేసినారు. తెరిపించడానికి భారతీయులు అందరూ అసాధారణ ఐక్యతతో ప్రయత్నించుచూ ఉన్నారు."

సైనిక ఉద్యోగాలను భారతీయులపరం చేయాలనే కోరికను అధికారులు ఇంతవరకూ మన్నించనే లేదు. 1922 లో రాలిన్‌సన్ ప్రభువు 1934 లో సర్ ఫిలిప్ చెట్‌వుడ్ ఏమనః ప్రవృత్తిని ప్రదర్శించినారో అదే నేటికీ సైనికశాఖలోని ఉన్నత బ్రిటిషు అధికారులలో కన్పించుచూ వున్నది.

భారతదేశ రక్షణభారం భారతీయులది అనే ప్రధానసూత్రాన్ని అంగీకరించనంత కాలమూ పునర్నిర్మాణసంఘం సిఫార్సులు చేసినా ప్రయోజనం వుండదు.

కీ॥ శే॥ సుబ్బారావుగారు

విద్యాధికులును, అందరు వాస్తవ్యులును పత్రికావార్తా విశేషరులునగు సుబ్బారావుగారు పరమపదించిరని విని చాల చింతించుచున్నాము.

అందరు జాతీయ కళాశాలయందు ఉపాధ్యాయులుగా వీరు పనిచేసిరి, విద్యార్థుల ఆదరాభిమానములను గడించుకొన్నవారు. గొప్పమైనదాదాపైన అంతరంగము గలవారు. వినయవిశిష్టాచార సంపన్నులు. సేవాప్రతి. సద్వర్తనులు. నాలుగయిదు కొత్త ఉద్యమముగానున్న రోజులలో అందరు 'నటరాజ సభ'ను స్థాపించి పని చేసినవారిలో వీరొకరు. నవసాహితి సభ్యులు.

ఆంధ్రరాష్ట్ర జర్నలిస్టు సంఘమునకు వీరు ప్రెసిడెంటుగా పనిచేసిరి. దేశాభిమానము, సేవాప్రతదీక్షయు, విద్యా పక్షపాతమునుగల వీరు తమ నడివయస్సున పరమపదించిరన వివారముగా నున్నది. వీరికుటుంబమునకు మా సానుభూతిని తెలుపుచున్నాము.

మాచ్‌ఖండ్ ప్రాజక్టు

ఒడంబడిక కుదురుటకు ఎంతోకాలం పట్టదు

మదరాసు, మార్చి 17 : "మాచఖండు ప్రాజక్టుకు గూర్చిన సందేహాలు నివృత్తియై, అనుకూలమగు ఒడంబడిక కుదురుటకు ఎంతోకాలం పట్టదు. మదరాసు ఒరిస్సా ప్రభుత్వాలు రెండును యీ విషయమై కడుశ్రద్ధగ యోచించుచున్నారు" అని త్రి కోటి రామమూర్తిగారూ, మదరాసు ప్రభుత్వ అధ్వయిజరు సేకు విలేఖరి ప్రశ్నకు ప్రత్యుత్తరంగా చెప్పిరి.

పైదేశపు ఋణములు కొంచెం ప్రతిబంధకములకు బలం చేకూర్చుచున్నారు; అందువే, ఒడంబడిక ఆలస్యమగుచున్నదనుపడంతి నిజమేనా యని యడుగగ, "నానితో ప్రభుత్వానికి జోక్యం లేదు ప్రభుత్వం చేయదలచుకొన్న మంచికార్యం చేసితీరుతుంది" అని వారు చెప్పిరి.

సేవాతత్పరుని మృతి

పట్టాభిగారి ప్రస్తుతి

బందరు, మార్చి 16: "శ్రీ కె. యస్. సుబ్బరావు కాలంచేకారన్న కబురు విని విచారపడ్డాము. అందరు వారిని సేవాసక్తుని పరిగణించారు. ప్రజలూ ప్రభుత్వమూ అయనను గౌరవించారు. ప్రజాహితకరుడు, ప్రియుడు, సేవాతత్పరుడై మరణించాడు" అనేవారు పట్టాభి సీతారామయ్యగారు శ్రీ కుంచి రామయ్యగారికి రాసిన లేఖలో పేర్కొనిరి.

శ్వేతపత్రాల అభిప్రాయం

(1 వ పేజీ తరువాయి)

హోదాలకు సింగపూర్ట్రిలో సంబంధంలేక ఒక వ్యక్తి నడపాలనే నా పక్షాన్ని ఉద్ధరించి జేకే పిగు వ్యవహరించారు. పిగు మంత్రివర్గమీ నడపలేకపోతే కమీషను, కేంద్ర ప్రభుత్వంలో పాల్గొనే ము ప్రభుత్వాలు బాహ్య ఏజన్సీల ఉత్తర్వుల ప్రకారం నడుచుకోకూడదన్నది ప్రజలకు ప్రభుత్వం వారి మతంగా కనిపిస్తుంది. కాంగ్రెసు, లీగులు రెండు సిద్ధమయి ఒకరు ప్రధానాన్ని అనుసరించి, కేంద్రంలోఉన్న తాము ప్రతి సమస్యా విషయంలోనూ నిస్పక్షపాతులు కావడం అవసరమని ప్రజలకు ఉద్దేశం.

తిరిగి రాయబారాలు ?

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుల విడుదల కాగానే, క్రిప్స్ రాయబారాలను ఇదివరలో ఎక్కడ వదలివేశారో, అక్కడి నుంచి తిరిగి వైస్రాయ్ ప్రభువుతో ప్రారంభిస్తారని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. వేవెల్-జిన్నాయి సంభాషణలు జరిగినవనీ, ఇండియా ప్రభుత్వ హోంసెంబరు మూడీ కాంగ్రెస్ నాయకులతో సంప్రతించాడనీ అందరికీ తెలిసిన విషయమే. వీటి ఫలితం ఏదో విధంగా కనబడాలి. భూలాభాయి దేశాయి సూచనకు అంగీకరించే లోపుగా వైస్రాయి వేవెల్ కేంద్ర శాసనసభ ఎన్నికలు జరుపవచ్చునని కూడా కొంతమంది అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం లో కాంగ్రెసు, లీగులకు సమానస్థానాలుండడం ప్రజలకు సమంజసమో కాదో, ఆ ఎన్నికలద్వారా తేల్చవచ్చు. కేంద్ర శాసనసభకు ఎన్నికలు పది సంవత్సరాల క్రితం 1935 లో జరిగినవి. భూలాభాయి గారు చాలా ప్రధానమైన ప్రతిపాదనలను చేసినందున, దేశం వాటినిఎంతవరకు ఆమోదిస్తుందో తెలుసుకోవడం అవసరమే. ఈ విధంగా కేంద్రప్రభుత్వాన్ని నిర్మించడం కేవలం యుద్ధసమయ ఏర్పాటు మాత్రమే.

రాష్ట్ర ప్రభుత్వాలు

రాష్ట్రాలలో ప్రజాప్రభుత్వాలు ఏర్పడినా, కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ప్రయోజనంలేదు. ముస్లింలీగు వర్గాల అభిప్రాయం. 93 వ సెక్షను క్రింద పరిపాలన సాగిస్తున్న రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు పాలకు అడ్డుపడవచ్చునని ఒక లీగ్ సభ్యుడు నాతో అన్నాడు. ఇవే అభిప్రాయాన్ని మరికొన్ని వర్గాలవారు కూడా బలపరుస్తున్నారు.

రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలను ఏర్పాటుచేయడం కేంద్రప్రభుత్వ నిర్మాణానికి ఉపక్రమణికేనని చాలమంది అభిప్రాయం. వర్కింగ్ కమిటీసభ్యులనువిడుదలచేసిన వెంటనూ కాంగ్రెసు శాస్త్రబద్ధమైన సంస్థ కాజాలదని వీరి అభిప్రాయం. విడుదలైనా, కాకపోయినా వర్కింగ్ కమిటీ ప్రభుత్వదృష్టిలో అశాస్త్రీయ సంస్థే. అగస్టు తీర్మానం విషయంలో తమ అభిప్రాయలేమిలో నిర్బంధం కారణంగా వర్కింగ్ కమిటీ సభ్యులు బాహాటంగా ప్రకటించడానికి వీల్లేకపోతున్నదని ప్రభుత్వపై ఆరోపణ చేస్తున్నారు. ఈ ఆరోపణను తొలగించుకోవాలనే ఉద్దేశంతో నే ప్రభుత్వం కాంగ్రెసు నాయకులను విడుదల చేస్తున్నదని కొంతమంది అనుకుంటున్నారు. విడుదలైనట్లయితే కాంగ్రెసువారు ఇష్టమైతే "క్విట్ ఇండియా" తీర్మానాన్ని సవరించడానికి వీలుకలుగుతుంది. ఈవిధంగా కాంగ్రెస్ సభ్యులు చేస్తే కాంగ్రెసుపై ప్రభుత్వ నిషేధాన్ని రద్దుచేయించడానికి వీలుంటుంది.

కాంగ్రెస్ పరిశీ

(1 వ పేజీ తరువాయి)

రెండోరకం. ఇప్పటి ఆంధ్ర రిపబ్లిక్ లైకు ఎసోసియేషన్‌స్థానే ఆంధ్రకిసాన్ కాంగ్రెసు ఏర్పాటవుతుంది. ఇందులో విశేష తాత్పర్యంకన్న కిసాన్ కాంగ్రెసు స్వాయత్తమే అయినా కాంగ్రెసుతో సంఘటితమైన ఉపాంగంగా ఉంటుంది. విద్యార్థులను, రైతులను సంఘటించే విషయంలో కమ్యూనిస్టులకు కాంగ్రెసు పద్ధతులు సచ్చక నిరసీరంగా ప్రవర్తించి యెడల కాంగ్రెసువారూ సిద్ధమవారు.

నిర్మాణకార్య నిర్వహణ

సేవాగ్రామం, మార్చి 16: కమ్యూనిస్టులు, విద్యార్థి కాంగ్రెసు విషయంలో కాశీశ్వరరావుగారు ప్రశ్నించగా గాంధీజీ ఇలా చెప్పారు. "వచ్చి విద్యార్థి కాంగ్రెసులో జేరండి, నిర్మాణకార్యం, గొడవ లేకుండా చెయ్యండి. ఇష్టం లేకపోతే విడిగా పనిచెయ్యండి. విడిగా పని చేసినా స్వరాజ్యం సంపాదించటానికే సమం" !

స్వరాజ్యం సంపాదించడమే ఉంటే ఏపార్టీవారైనా నిర్మాణ కార్యక్రమం విడిగా అయినా జరపవచ్చును గాని ఇరుకల్లు ఆ పనిపార్టీలు ఘర్షణ పడకూడదని గాంధీజీ అభిప్రాయపడుచున్నారు.

(అ ప్రె)

"ప్రజాసేవే మా పదవులు లక్ష్యం"

డా॥ ఖాన్ సాహెబు అభిప్రాయం

పెషావరు, మార్చి 16 : డాక్టర్ ఖాన్ సాహెబుగారు, ఆయన ఇద్దరు సహోద్యోగులు, దివాన్ భహదూర్ అర్జాన్ ఖాన్ గారలు ప్రభుత్వపక్షవారికి పెట్టి X కర్యగల సమయంలో ఈ ఉదయము పదవీ స్వీకార సందర్భంలో ప్రమాణపదవాన్ని చెప్పారు. అనంతరం ఈ మంత్రులు తమ కార్యాలయాలకు హాజరైనారు. డాక్టర్ ఖాన్ సాహెబుగారు తమ సెక్రటేరియట్‌లోని కార్యాలయాలన్నిటికీ వెళ్లి అధికారులతో, సిబ్బందితో కరచాలనం చేసి అభినందనలను పొందినారు.

మంత్రుల పోర్టుఫోలియోల విషయమై అధికారం ప్రకటన చేయు వలుపడవచ్చు. డాక్టర్ ఖాన్ సాహెబుగారు కాంతి, భద్రతలు, పోలీసు, ఆహారశాఖలపై ఆధ్యక్షత వహిస్తారని చెలుస్తున్నది. దివాన్ ధంజురామ్‌గారు ఆర్థికశాఖకు, ఖాన్ అబ్బాస్‌గారు పరిశ్రమల, అభివృద్ధి శాఖకు మంత్రులుగా వుండవచ్చు.

పదవీస్వీకార సందర్భంలో డా॥ ఖాన్ సాహెబుగారు ఇలా తెలియజేశారు: "కేవలం ప్రకటనవల్ల ఏదో ప్రయోజనం చేకూరుతుందనే నమ్మకం నాకు లేదు. మా కర్యల ద్వారా మా విధానాన్ని వ్యక్త పరస్తాము." ప్రజాసేవే పరమపదమనియా."

మిగతా నాయకులనూ విడుదల చేయాలి

గఫర్‌ఖాన్‌గారి పట్టుదల

పరిశీద్దురాష్ట్ర శాసనసభకు చెందిన నల్గురు కాంగ్రెసు సభ్యులు ఈ ఉదయం (16 వ తేదీ) విడుదలచేశారు. వీరిలో మాజీ విద్యామంత్రి శ్వాబీఖట్టా ఉల్లాగారు కూడా వున్నారు.

విడుదలయిన తర్వాత జారీ అయినప్పటికీ, కారాగారం నుంచి బయటికి రావడానికి ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌గారు నిరాకరించారు. తనతోపాటు సెక్యూరిటీ ఖైదులుగా వున్న మిగతా డిటెన్యూలను కూడా విడుదల చేస్తేనేగాని, తాను బయటికి రానని పట్టుదలగా వున్నారు. గఫర్ ఖాన్‌గారు 17 వ తేదీ సాయంత్రానికి పెషావరు చేరవచ్చు. ఈ లోపుగా మిగతా ఖైదీల విడుదలకు ఉత్తర్వులు జారీ అవుతాయి.

అసెంబ్లీ సమావేశం

మార్చి 19 వ తేదీన

పరిశీద్దురాష్ట్ర శాసనసభ సమావేశం మొదట మార్చి 17 వ తేదీకి వాయిదా పడింది; దీన్ని మళ్లీ మార్చి 19 వ తేదీకి మార్చారు. 19 వ తేదీ మొదలు మార్చి 29 వరకు సమావేశం జరుగుతుంది.

శాన్ ఫ్రాన్సిస్కో

(1 వ పేజీ తరువాయి)

సమానంగా సగర్వంగా తలఎత్తుకొని తిరగగలిగిన నాడే ఆ సౌభాగ్యం సమకూరుతుంది, అని కూడా ఆ విజ్ఞప్తిలో తెలిపారు.

శాన్ ఫ్రాన్సిస్కో సమావేశానికి సోవియట్ ప్రతినిధులకు లిట్వినాఫ్ నాయకత్వం వహిస్తానని తెలుస్తోంది.

సమావేశం సందర్భంలో తెరవెనుక మంతనాలు జరుగవచ్చునీ, వాటిలో అనుభవం గలవారు పాల్గొనడం మంచిదనీ, లిట్వినాఫ్‌కు ఇంగ్లీషు బాగావచ్చుకనుక ఆతడ్పీపనికి తగినవాడనీ అనుకొంటున్నారు.

ఇంతవరకూ, సమావేశానికి హాజరు కానున్న 45 దేశాలలో 6 మాత్రమే ప్రతినిధులను నిర్ణయించాయి.

ట్రాన్స్‌జోర్డాన్ అసమ్మతి

కైరో, మార్చి 16 : ట్రాన్స్‌జోర్డాన్ ప్రధాని సమీర్ ఎలిఫాయ్‌పాషా ఆరబ్ లీగు సంప్రతింపులకుగాను ఈమధ్యాహ్నం ఇక్కడికి వచ్చాడు. రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ, శాన్ ఫ్రాన్సిస్కో సమావేశానికి ట్రాన్స్‌జోర్డాన్‌ను పిలవనందుకు నాయకత్వయానికి తన అసమ్మతి తెలియచేసినట్లూ, పిలుపు రావచ్చుననే తన ఉద్దేశమన్నట్లు తెలిపాడు.

క్రైడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులను పంపాలి

బొంబాయి, మార్చి 16 : శాన్ ఫ్రాన్సిస్కో సమావేశంలో పాల్గొనడానికి భారతదేశంనుంచి క్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులను కూడా పంపవలెనని శ్రీ ఎన్. ఎం. జోషీగారు భారత ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మధ్య జరిగిన ప్రపంచ క్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాస్కో శాఖ శాన్ ఫ్రాన్సిస్కో సమావేశంలో కార్మికులకు ప్రాతినిధ్యం ఉండాలని తీర్మానించారనీ, ఆశ్రకారం బ్రిటన్, అమెరికా, రష్యా, ఫ్రాన్సులు కార్మికప్రతినిధులను పంపవానికి చిత్తశుద్ధిగలవనీ ఈ విషయాన్ని భారతప్రభుత్వం గమనించాలనీ శ్రీ జోషీగారు తెలిపారు.

తుంగభద్ర ప్రాజక్టు

మదరాసు, పైకాల ప్రతినిధుల సంప్రతింపులు

ఖర్చుల పంపకం నిర్ణయం

మదరాసు, మార్చి 17: తుంగభద్ర ప్రాజక్టు రాయలసీమ నిర్మాణంమీద్దా, ఆర్థిక విషయములు, కార్యనిర్వహణ విధానం నియమములు నిర్ణయించుటకు పైబాంబ్రభుత్వ ప్రతినిధులు నిన్న 15, 16 తేదీలందు సెక్రటేరియటులందు మదరాసు అధ్యక్షతనలగు సర్ నాగేశ్వరశాస్త్రితో, ఎస్. వి. రామమూర్తిగార్లతో చర్చించిరి.

మొదటి పంపకం కట్టబడును

పంపకమణలు చాల అన్యోన్యంగా స్నేహభావంతో జరిగినవనియు, యీ మహాకార్యము రెండు ప్రభుత్వాల సమష్టి కార్యక్రమంగా ఎట్టి కేటీలు లేక పూర్తిగా కొనసాగునని ఆశించుచున్నామనియు, శ్రీ రామమూర్తిగారు నేడు విలేఖరులకు ప్రశ్నించగా తెలిపిరి.

మల్లాపురం డాము నిర్మాణవిధానము, నిర్మాణానికయే ఖర్చులు, రిజర్వాయరు కొరకు తీసుకునే భూముల నష్టపరిహారమిచ్చుటకగు ఖర్చు రెండు ప్రభుత్వాల వారు చెరిసగం పెట్టుకుంటారు. తక్కిన పని ఎవరికైనప్పుడివారు స్వంతంగా చేసుకుంటారు.

రిజర్వాయరు కట్టుట మైదరాబాదు మద్రాసు ఇరుప్రభుత్వాలు సమానంగా లీగు వుండు సభ్యులుగల్గిన బోర్డు స్వాధీనంలో నుండును. దానికగు ప్లానులు, అంచనాలు వారిద్దరు తయారుచేసి ఉభయ ప్రభుత్వాల అధికారులకు పంపెదరు. అవి మంజూరయిన పిమ్మట డాము నిర్మాణం ప్రారంభమగును. ఈ లోగా నదిపై పంపేవ కట్టుట ప్రారంభమగును. ఉద్యోగులకు ఎవరికెవరి యిచ్చేది, ఆర్థికాధికారం, ఆడిటు పని గూడ యీ బోర్డుగారే నిర్వహింతురు. పనిచేసే కార్మికులను గూడ రెండు వైపులనుండి చెరిసగం సేకరింతురు.

రామదాసు పంతులు స్మారక దినం

మదరాసు, మార్చి 17 : రాష్ట్రీయ సేవా సంఘమువారు ప్రొవిన్సియలు కోఆపరేటివు బ్యాంకునందు డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారి అధ్యక్షతను కీ॥ శే॥ వేమకరపు రామదాసు పంతులుగారి స్మారకసభజరిగెను. పంతులుగారిని స్మరించిన్తు పలువురు మహనీయులు ప్రసంగించగా తెలిపిరి.

రా॥ బి॥ యస్. కె. యజ్ఞనారాయణయ్యగారు, ఛానికవర్గములకు సామ్యవాదమునకు రాజీమార్గము దలంచి రామదాసు పంతులుగారు సహకారోద్యమము వ్యాపింపజేసిరనియు, సహకారోద్యమ స్థాపనకారకుడు నిధియనియు, వారి స్మారకచిహ్నము స్థాపించుటకు పాటుపడవలెననియు చెప్పిరి. కె. రాఘవేంద్రరావుగారు పంతులుగారి జీవిత సంగ్రహమును తెలిపిరి.

వి. వెంకటపతిగారు రుపన్యసించుచు తమ తండ్రిగారు తమ యింటనున్న పెద్ద హాలున్ను అందలి గ్రంథాలయము సహకార పరిశోధన సంస్థకు నడిపించుటకు దానం చేయదలచి, ట్రస్టుడీడు వ్రాసి లోగా కాలధర్మము నొందిరనియు, వారి జ్ఞాపకార్థం తాను తమ్ముడు ఆ ట్రస్టుడీడు వ్రాసి యిస్తామనియు, ఆ. భా. బాంకింగు స్థలసంఘంవారు మదరాసు ప్రాంతీయులు బ్యాంకుద్వారా సహకార పరిశోధన సంస్థను నిర్వహింపాలనియు కోరిరి.

డా॥ నారాయణస్వామి నాయుడుగారు, రామదాసు పంతులుగారిని సహకార విజ్ఞాన ధురీణుని ప్రభుత్వోద్యోగులే గుర్తించి వారి పలువురు పైకొని చుండికనియు, అట్టివారు స్థాపింప దలచిన పరిశోధన సంస్థవారి స్మారక చిహ్నంగా శాశ్వతంగా నుండాలనియు కోరిరి.

